ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7 సిద్దిపేట
శనివారం 11 మే 2024





మరోసారి
మన మోదీ సర్కార్

కరీంనగర్ గడ్డమీద పుట్టిన...
మానేరు నీళ్లు తాగి పెరిగిన...
మీ బిడ్డగా మీ కళ్లముందు ఎదిగిన...
ప్రజల కష్టాలు కళ్లార చూసిన...

మీ బాధలకు భాసటగా నిలిచిన...
మీ పక్షాన పోరాటాలను చేసిన...
ధర్మరక్షణే నా బాధ్యతగా భావించిన...
కాషాయ జెండానే నిత్యం మోసిన...

మీ ఆకాంక్షలకు వారధిగా నిలిచిన...
మీరు ఆశించిన అభివృద్ధిని చేసిన...
పోరాటాల మట్టిలో ఉన్న మహిమ బలమో...
నిండుమనస్సుతో మీరు నన్ను
దీవించిన దీవెనల ఫలమో..
మహాశక్తి అమ్మవారి అనుగ్రహమనే
ఆశీస్సుల పుణ్యమో... నేను పుట్టిపెరిగిన గడ్డకు
సేవ చేయాలనే సంకల్పమో..

నిరంకుశ, నియంతల అంతమే నా పంతం అయింది.
రజాకార్లను ఎదిరించిన ఈ గడ్డ పౌరుషమే
నా కంఠ స్వరంగా మారింది. ఉగ్గుపాలతో నేర్చుకున్న
పోరాటమనే బలం నాకు అండగా నిలబడింది.
జన్మనిచ్చిన గడ్డకు సేవచేయడమే
నా ధ్యేయం అయింది.

నా ధైర్యం మీది. నా ప్రాణం మీది.
నా పోరాటం మానేరు నీళ్ల తెగువది
నాకీర్తి కరీంనగర్ ప్రజలది

భారత్ మాతాకీ జై

నేను పక్కా లోకల్...!

మీ బిడ్డగా మీ ఓటును కోరుతున్నా...





కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా
భారతీయ జనతా పార్టీ అభ్యర్థి

శ్రీ బండి సంజయ్ కుమార్

గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

కమలం పువ్వు గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది : 13 మే, 2024 ఉ॥ 7 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్

కల్హేర్, మే 10: ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సంగారెడ్డి జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ కోరారు. శుక్రవారం కల్హేర్‌లో ఆయన మాట్లాడుతూ.. గతంలో పోలింగ్ విధులు నిర్వహించిన సిబ్బందికి అరకొర సౌకర్యాలు కల్పించడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. ఈసారి అలా కాకుండా భోజనం, తాగునీటి సదుపాయం, వసతి కల్పించాలని, సంబంధిత గ్రామ స్థాయి అధికారులు పోలింగ్ సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. పోలింగ్ ముగిసే వరకు సిబ్బందికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. దీనికి ఉన్నతాధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని గుండు లక్ష్మణ్ కోరారు. విధులు నిర్వర్తించిన సిబ్బందికి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని, విధులకు సంబంధించిన పారితోషికాన్ని సకాలంలో అందజేయాలని కోరారు.

అటు వారు.. ఇటు వీరు

మసీదు ముఖద్వారమే ప్రచార కేంద్రం

ప్రత్యేక ప్రార్థనలను చేసేందుకు శుక్రవారం మసీదులకు ముస్లింలు పెద్దసంఖ్యలో విచ్చేస్తారు. ఓట్లను అభ్యర్థించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఈ మసీదులనే వేదిక చేసుకున్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ తరఫున స్థానిక ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ తరఫున మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు నర్సాపూర్ బస్టాండు సమీపంలోని మసీదు వద్దకు మధ్యాహ్నం చేరుకుని ఎదురెదురుగా నిల్చున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం బయటకు వచ్చిన ముస్లింలను పోటీపడి వారిని ఓటు కోసం అభ్యర్థించడం విశేషం. పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురంలోనూ మసీదు వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

\- నర్సాపూర్/రామచంద్రాపురం



రామచంద్రాపురంలో మసీదు వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు


నర్సాపూర్‌లోని మసీదు వద్ద ఎదురెదురుగా నిలుచున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

అహంకారంతో మోదీపై విమర్శలా?

● మంత్రికాకున్నా అదృష్టం కొద్ది సీఎం అయ్యావ్
● హామీలు అమలు చేయకుండా గాడిద గుడ్డు ఇచ్చింది రేవంత్‌రెడ్డే
● నర్సాపూర్ రోడ్డుషోలో బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్



నర్సాపూర్‌లో రఘునందన్‌రావుకు మద్దతుగా నిర్వహించిన రోడ్డుషోలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

నర్సాపూర్, మే 10: మంత్రి కాకున్నా అదృష్టం కొద్దీ ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి.. అహంకార పూరితంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని, అందుకు ఈ ఎన్నికలో తగిన మూల్యం చెల్లించకతప్పదని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ చౌరస్తాలో మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులపై సీఎం కాగానే సంతకం చేస్తానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చాడన్నారు. ఆరునెలలవుతున్నా ఇంతవరకు ఉచిత మహిళలకు బస్సు ప్రయాణం తప్ప ఇతర పనులేమీ అమలు చేయకుండా మాటలతో కాలం గడుపుతున్నాడన్నారు. ఎన్నో హామీలు ఇచ్చినా ఏ ఒక్కటి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డు ఇచ్చి, మోదీ ప్రభుత్వంపై అసత్యపు ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. చివరకు ఖర్చులేకుండా ఇచ్చే రేషన్‌కార్డు కూడా కొత్తగా ఒక్కరికి ఇవ్వలేని పాలన రేవంత్‌రెడ్డిదని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా తాము ఇచ్చామని అబద్దాలు చెప్పుకుని లబ్ధిపొందాలని చూడడం ఆయనకే చెల్లిందన్నారు. ట్రిబుల్ ఆర్ రోడ్డుకు కేంద్రం నిధులు ఇస్తే తాము ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రపంచంలోనే దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఉందన్నారు. పదేళ్ల కాలంలో చిన్న అవినీతి మచ్చ లేకుండా పాలన చేస్తున్న బీజేపీకి మూడోసారి కూడా ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, పట్టణ అధ్యక్షులు డి.అంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరిన కుర్మసంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం

బీజేపీలో చేరిన కుర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం

నర్సాపూర్, మే 10: మెదక్ జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు సారా మల్లేశం శుక్రవారం రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మురళీధర్‌యాదవ్ నేతృత్వంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో బీజేపీ విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరానని, రఘునందన్‌రావు గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

దేశం కోసం, ధర్మం కోసం బీజేపీని గెలిపించండి


ఖేడ్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పక్కన బీబీపాటిల్ సతీమణి అరుణపాటిల్

● బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి
● నారాయణఖేడ్‌లో భారీ రోడ్ షో

నారాయణఖేడ్/రేగోడు, మే 10: దేశం కోసం, ధర్మం కోసం, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందడం కోసం బీజేపీని గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం నారాయణఖేడ్‌లో బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్ సతీమణి అరుణాపాటిల్, బీజేపీ విస్తారక్ వీరమణిలతో కలిసి మహిళలతో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. భారతీయుల 500 సంవత్సరాల కలను మోదీ సాకారం చేశారన్నారు. మోదీ ప్రధానిగా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశ కీర్తిప్రతిష్ఠలను ప్రపంచ దేశాల్లో పెంపొందించాడన్నారు. మరోసారి మోదీని ప్రధాని చేయడం కోసం జహీరాబాద్‌లో బీబీపాటిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీబీపాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, బీజేవైఎం జిల్లా నాయకులు రాజుగౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, సాయేందర్, బాయిని శ్రీనివాస్, బేగరి సతీష్, నగేష్, ప్రశాంత్, గొల్ల రాములు పాల్గొన్నారు. రేగోడులో బీబీ పాటిల్‌ను గెలిపించాలంటూ గోదావరి అంజిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఆందోల్ బీజేపీ కన్వీనర్ చంద్రశేఖర్, మండల నాయకులు సంగమేశ్వర్, వీరప్ప సతీష్ గౌడ్, రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

బీబీపాటిల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి


పెద్దశంకరంపేట: జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిబీబీపాటిల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శివయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ అంజయ్యతో పాటు పలువురు యువకులు కోణం విఠల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీబీపాటిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, అశోక్, వడితే సుభాష్, దామోదర్, ఉప్పరి సాయిలు, శ్రావణ్‌కుమార్, శ్రీహరి, కృష్ణ పాల్గొన్నారు.


బీజేపీ రోడ్‌షోలో కార్యకర్తలు

ప్రీ-లాంచ్ పేరుతో రూ.15 కోట్ల మోసం

● నిందితుడిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, మే 10 (ఆంధ్రజ్యోతి) : ప్రీ-లాంచ్ ఆఫర్ పేరుతో రూ.15 కోట్ల మేర కాజేసిన మోసగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. చిత్తూరు రేణిగుంటకు చెందిన ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డి మాదాపూర్‌లో ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో 200 ఎకరాల్లో హైవే ప్యారడైజ్ పేరుతో వెంచర్‌ను ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకున్నాడు. అనుమతి లేకుండా లేఔట్‌లు వేసి, ప్రీ-లాంచ్ పేరుతో విక్రయాలు ప్రారంభించాడు. హైవే ప్యారడైజ్ వెంచర్‌కు సమీపంలోనే ఐటీ కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ వస్తున్నాయని, దీని కారణంగా భూమిరేట్లు పెరుగుతాయని ప్రచారం చేసుకున్నాడు. అంతేకాకుండా తమ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెలనెలా వడ్డీ చెల్లిస్తామని కొంతమంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తిరిగి అమ్మాలనుకుంటే చదరపు గజానికి రూ.10 వేల చొప్పున చెల్లిస్తానని కూడా నమ్మబలికాడు. ప్రతిష్ఠ ప్రాపర్టీస్ ఎండీ వీబీ గుప్తా, ఇతర మార్కెటింగ్ ఏజెంట్లతో కలిసి దాదాపు 50 మందిని మోసం చేసి రూ.15 కోట్లు వసూలు చేశాడు. గడిచిన మూడేళ్లుగా వెంచర్ల అమ్మకాలు చేసిన రామచంద్రారెడ్డి ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు, నిందితుడు ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డిని శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్తి వివరాలు తెలిసిన తర్వాతనే వెంచర్‌లో ప్లాట్లను కొనుగోలు చేయాలని సూచించారు.



13న వేతనంతో కూడిన సెలవు

సంగారెడ్డి రూరల్, మే 10 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్‌లో ఓటేసేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని ఎన్నికల అధికారి, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలకు ఎన్నికల సమయంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని వెల్లడించారు.

బీఆర్ఎస్, వైఎస్ఆర్‌సీపీకి గుడ్‌బై

- జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మే 10 : వైఎస్ఆర్‌సీపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కొండాపూర్ మండలం తొగర్‌పల్లికి చెందిన శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఆంజనేయులు, ప్రభాకర్, రాంరెడ్డి, సునీల్, ప్రశాంత్‌గౌడ్, నర్సింహారెడ్డి, పలువురు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ఆర్‌సీపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీదర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అనంతరెడ్డి

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కూడా

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుంతపల్లి మాజీ సర్పంచ్ అనంతరెడ్డి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు రాజేందర్‌రెడ్డి, బల్వంత రెడ్డి, మాజీ సర్పంచ్ పోచయ్య తదితరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

ప్రచారానికి నేటితో బ్రేక్

- అగ్రనేతల రాకతో వేడెక్కిన రాజకీయం
- బూత్‌లవారీగా పంపిణీ షురూ!

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మే 10 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి నేటి సాయంత్రంతో తెర పడనున్నది. గత నెల 18న నామినేషన్ల ప్రక్రియ మొదలైనా.. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసేలోగా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ఎంపికచేసి పోటీలోకి దించాయి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ముమ్మర ప్రచారానికి శ్రీకారంచుట్టారు.

పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థుల గెలుపు కోసం బూత్‌లవారీగా డబ్బులను పంపిణీ చేసినట్టు తెలిసింది. కానీ, ఆయా పార్టీలకు చెందిన సెగ్మెంట్ల ఇన్‌చార్జిలు ఆ డబ్బులు బూత్‌స్థాయి నాయకులకు ఇవ్వకుండా తమ వద్దే పెట్టుకున్నట్టు ఆరోపణలున్నాయి. జహీరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ బూత్‌కు రూ.20వేల నుంచి రూ.30వేల వరకు పంపిణీ చేసినట్లు తెలిసింది. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు అసెంబ్లీ సెగ్మెంట్లు, ప్రాంతాలను బట్టి బూత్‌కు రూ.30వేల నుంచి రూ.50వేల వరకు ఇప్పటికే అసెంబ్లీ సెగ్మెంట్ల ఇన్‌చార్జిలకు అందజేసినట్లు తెలిసింది. శుక్ర, శనివారాల్లో బూత్‌స్థాయి నాయకులకు డబ్బులు పంపిణీ చేసేల అవకాశాలున్నాయని చర్చించుకుంటున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ



సీపీ అనురాధ

సిద్దిపేట క్రైం, మే 10 : సిద్దిపేట జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 2482 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. 11వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 144 సీఆర్‌పీసీ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అలాగే రాజకీయ నాయకులు ఓటర్లను ప్రభావితం చేసేలా మద్యం, నగదు పంపిణీ చేస్తే ఎన్నికల ప్రవర్తన నియామళి ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు సందర్భంగా మొత్తం 1010 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు. వాటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 122, సాధారణ పోలింగ్ కేంద్రాలు 888 ఉన్నాయన్నారు. ఇందులో సరిహద్దు జిల్లాలైన కరీంనగర్, వరంగల్, మెదక్‌కు చెందిన కొన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ప్రతిపోలింగ్ కేంద్రానికి జియో ట్యాగింగ్ పూర్తిచేసినట్లు స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తవ్వడానికి ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

గులాబీసంద్రం

సిద్దిపేటలో కేసీఆర్‌కు జననీరాజనం

- ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్‌షో
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- కిక్కిరిసిన ప్రధాన రహదారులు
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని గెలిపించాలని ప్రచారం
- లక్ష మెజారిటీ పక్కా.. అంటూ నినదించిన కేసీఆర్
- కేసీఆర్ రాకతో కార్యకర్తల్లో జోష్
- నా మెజారిటీ రిపీట్ కావాలి : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



సిద్దిపేట టౌన్, మే10: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్దిపేట పట్టణానికి రావడంతో పట్టణమంతా గులాబీసంద్రంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేటలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి తరఫున గులాబీ బాస్ ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. రాత్రి పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్దకు చేరుకున్న కేసీఆర్ ఈద్గా చౌరస్తా, కాంచీట్ చౌరస్తా, విక్టరీ చౌరస్తా, గోల్డెన్ బేకరీ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహించారు. మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్ల మధ్య భారీ రోడ్ షో, ర్యాలీని నిర్వహించారు. కేసీఆర్ ప్రజలకు, అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చాలా నెలల తరువాత కేసీఆర్ సిద్దిపేటకు రావడంతో ప్రజలు జననీరాజనం పలికారు. ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ బస్సు పైకి రాగానే కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ జై కేసీఆర్... అంటూ నినాదాలు చేశారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని గెలిపించాలని కోరుతూ లక్ష మెజార్టీ పక్కా అంటూ కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నింపారు.



సిద్దిపేట మాట్లాడుతున్న కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి, హరీశ్‌రావు



రోడ్‌షోలో కళాకారుల ప్రదర్శన

నేను సీఎం అయ్యాకే సిద్దిపేట జిల్లా

సిద్దిపేటను జిల్లా చేయాలని నలభై ఏళ్ల కిందట ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీరామారావుకు ఇదే చౌరస్తాలో దరఖాస్తు ఇచ్చానని కేసీఆర్ గుర్తుచేశారు. సిద్దిపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక, తాను ముఖ్యమంత్రి అయ్యాకనే సిద్దిపేట జిల్లా సాకారమైందన్నారు. పార్టీని స్థాపించిన తర్వాత ఇక్కడి నుంచి వెళ్లేప్పుడు మీరంతా గుండెల నిండా ధైర్యమిచ్చి పంపించారని ఉద్వేగానికి లోనయ్యారు. సిద్దిపేట మట్టిబిడ్డగా రుణం తీర్చుకోవడానికి జిల్లా ఏర్పాటు చేశానని, రైలు సౌకర్యంతోపాటు గోదావరి జలాలు సాకారం చేసుకున్నామని వివరించారు. ఇప్పుడేమో సిద్దిపేట జిల్లాను రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రజలు పట్టుబట్టి జతకడితే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. బీఆర్ఎస్ హయాంలో గోదావరి జలాలు పారించగా.. నేడు రంగనాయకసాగర్‌ను ఎండబెట్టారని ధ్వజమెత్తారు. కోడి తన పిల్లలను కాపాడుకున్నట్లు పేదలను కడుపులో పెట్టుకొని ఆనాడు కాపాడుకున్నామని కేసీఆర్ ఉద్ఘాటించారు.





వెంకట్రామారెడ్డికి ఓటేసి దీవించాలి : హరీశ్‌రావు

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి గతంలో తనకు ఇచ్చిన మెజారిటీ సిద్దిపేట నుంచి రిపీట్ కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మట్టిబిడ్డ, తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆర్‌కు సిద్దిపేట తరఫున ఘనస్వాగతం పలికారు. కార్నర్ మీటింగ్‌కు అశేష జనవాహినిలాగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మీరు ఆశీర్వదించి పంపిస్తే తెలంగాణ తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గోదావరి నీరు, జిల్లా, రైలును తెచ్చి సిద్దిపేట తలరాతను మార్చిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్‌ను, తనను ఆశీర్వదించినట్లే పార్లమెంట్ ఎన్నికల్లో మీరందరూ వెంకట్రామారెడ్డికి ఓటు వేసి దీవించాలని కోరారు. ఇక్కడికి వచ్చిన మీరు ఇదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, నాయకులు రాజనర్సు, ఫారూఖ్ హుస్సేన్, రాధాకిషన్‌శర్మ, రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు, యువతుల నృత్యాలు



రోడ్‌షోలో మహిళా కళాకారుల ప్రదర్శన

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్



కొత్తపల్లిలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్

రాయపోల్, మే 10: పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వంద శాతం పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమెవెంట తహసీల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఆర్ఐ భానుప్రకాశ్‌రావు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలిన

గజ్వేల్, మే 10: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్లను మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నర్సయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కావాల్సిన ఏర్పాట్లను సందర్శించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. పట్టణంలోని 44 పోలింగ్ కేంద్రాల వద్ద కావాల్సిన ఏర్పాట్లను, సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.

బసవేశ్వరుడి బాటలో పయనించాలి

● సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మే 10: హైందవమతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకడైన బసవేశ్వరుడి అడుగుజాడలలో పయనించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల చౌరస్తాలో బసవేశ్వర విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బసవన్న అని పిలుచుకునే బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యవస్థను వర్ణభేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని అన్నారు. సిద్దిపేటలో బసవేశ్వర భవన్ ఏర్పాటుకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, మే 10: బసవేశ్వరుడు చూపిన మార్గం అనుసరనీయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మహాత్మా బసవేశ్వరుడి 891వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాయిని యాదగిరి, సమీర్, సుభాష్ చంద్రబోస్, వీరశైవ లింగాయత్ సమాజం గజ్వేల్ అధ్యక్షుడు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి సుంకరి బాల్‌కుమార్, ఆకుల మల్లప్ప, జూకంటి ప్రభాకర్, కీల కుమార్, శ్యాయం, మధు, మఠం శివకుమార్, మఠం నవీన్‌కుమార్, రాజేందర్‌కుమార్, మల్లికార్జున్, బాల్‌కుమార్, బస్వరాజు, వినయ్ పాల్గొన్నారు.



సిద్దిపేట అర్బన్: బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

కొమురవెల్లిలో...

చేర్యాల, మే 10: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం మహాత్మా బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వీరశైవార్చకులు ముఖమండపంలో ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం రాజగోపుర ప్రాంగణంలోని బసవేశ్వర విగ్రహానికి పుష్పాంజలి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, ఆలయ స్థానాచార్యుడు పడిగన్నగారి మల్లయ్య, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, అర్చకసంఘం అధ్యక్షుడు పడిగన్నగారి ఆంజనేయులు. వీరశైవార్చకులు మహదేవుని సాంబయ్య ఆకుల విజయ్, పడిగన్నగారి మల్లేశం, మహదేవుని మనోహర్, మహదేవుని భాస్కర్, బసవేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో...

చేర్యాల పట్టణంలోనూ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లింగాయత్ సమాజం గౌరవాధ్యక్షుడు నడిపుడిమఠం భవానయ్య తదితరులు బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు విద్యార్థులను సత్కరించి షీల్డులు అందించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం చేర్యాల మండలాధక్షుడు బిజ్జ రాము, కార్యదర్శి కంది ప్రసాద్, నాయకులు సుబ్రమణ్యం, ఉమాపతి, మల్లేశం, సోమయ్య వినోద్ పాల్గొన్నారు.



చేర్యాల: మల్లన్న ఆలయ ముఖమండపంలో పూజలు నిర్వహిస్తున్న వీరశైవార్చకులు



పసుపు బియ్యంతో బసవేశ్వరుడి చిత్రాన్ని శ్రీరామకోటి భక్త సమాజం కార్యాలయంలో రామకోటి రామరాజు ఆవిష్కరించారు. -గజ్వేల్

అదిగో పులి..!

మిరుదొడ్డి, మే 10 : మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామశివారులోని అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో అటవీ పరిసర ప్రాంతాల్లోని రైతులు, అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఇదే అటవీ ప్రాంతంతో పెద్దపులి సంచరిస్తుండడంతో గుర్తుతెలియని వ్యక్తులు పులిదాడిలో చనిపోయిన లేగదూడను గుర్తించి విషం పెట్టారు. విషంతో ఉన్న లేగదూడను తిన్న పులి అటవీ ప్రాంతంలో చనిపోయింది. ఇప్పుడు మళ్లీ పులి సంచరిస్తుందనే భయంతో అటవీ సమీప రైతులు సాయంత్రం 6లోపే ఇళ్లకు చేరుకుంటున్నారు. అధికారులు పులిసంచారంపై స్పష్టత ఇవ్వాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

ఈవీఎంల భద్రత పోలీసుల బాధ్యత

● అదనపు డీసీపీ మల్లారెడ్డి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డీసీపీ మల్లారెడ్డి

సిద్ధిపేట క్రైం, మే 10: ఈవీఎంల భద్రత పోలీసులదేనని అదనపు డీసీపీ మల్లారెడ్డి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి ఎన్నికల విధులకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసారం విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ సెంటర్ లోపలికి ఓటర్ స్లిప్పు, ఐడి కార్డులు లాంటి వాటిని అనుమతించాలని సూచించారు. ఎండలు తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఓఆర్ఎస్, మంచినీటిని ఎక్కువగా తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఎన్నికల విధి నిర్వహణకు వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ నామస్మరణ సర్వ పాపహరణం

● సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



గణేష్‌నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట క్రైం, మే 10: హనుమాన్ నామస్మరణ సర్వ పాపహరణం అని, ఆంజనేయుని అనుగ్రహము ఎక్కడ ఉంటే అక్కడ విజయం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని గణేష్‌నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ ప్రసన్నఆంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దాదాపు 2000 మంది హనుమాన్ మాలదారులకు బిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయం అని, స్వాములతో కలిసి బిక్ష చేయడంతో గొప్ప ఆనందం కలిగిందని చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థికి విశ్వకర్మల మద్దతు

హుస్నాబాద్‌రూరల్, మే 10: ప్రజా పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు కరీంనగర్ జిల్లా అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడమే కాకుండా విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, సంఘ ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు భాస్కరచారి, దామోదర్‌చారి, పట్టణ అధ్యక్షుడు చన్నోజు నాగభూషణం, మల్లేశం, ఈశ్వర్, శంకర్, మహిళా అధ్యక్షురాలు పోలోజు అంజలిదేవి, కూరెళ్ల కిషోర్, బాలకృష్ణ, కందుకూరి సత్యనారాయణ, కనుకయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి

● మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి

చేర్యాల, మే 10: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్‌లు అవినీతిపాలన సాగించాయని, పార్లమెంటు ఎన్నికలలో రెండు పార్టీలకు తప్పక గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సీహెచ్.రాజారెడ్డి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రైతుల భూములు లాక్కోవడానికి రైతువ్యతిరక చట్టాలు తీసుకువచ్చారని, ప్రశ్నించి ఉద్యమించిన అన్నదాతలను కాల్చిచంపినందుకు బీజేపీకి ఓటువేయకూడదన్నారు. అలాగే రాష్ట్రంలో నియంతృత్వ పోకడ పాలనతో అప్పులమయం చేసిన బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్, నాయకులు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, గుజ్జుక రమేశ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆలోచించే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు

● రాష్ట్ర హౌజ్‌పెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్‌రూరల్, మే 10: అన్నిరంగాల్లో వెనకబడిన హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారని హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సింగిల్‌విడో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, అక్కు శ్రీనివాస్, యాదవరెడ్డి, కోమటి సత్యనారాయణ, వంగర మల్లేశం, కౌన్సిలర్ సరోజన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసమే ప్రజాపాలన వచ్చింది

● జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



దూళిమిట్ట: సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

మద్దూరు/దూళిమిట్ట, మే 10: తెలంగాణ ప్రజలు పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనను బొందపెట్టి నిజాయితీతో అభివృద్ధి చేసే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనను తీసుకువచ్చారని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ 9 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. అంతుకుముందు గాగిళ్లాపూర్, మద్దూరు, రేబర్తి, ధర్మారం గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఖాజా ఆరీఫ్, సీనియర్ నాయకులు కామిడి జీవన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఇర్రి రాజేశ్వర్‌రెడ్డి, ముస్త్యాల మనోహర్, మండల అధికార ప్రతినిధి మఠం భద్రయ్య, నాయకులు తాజ్ మహమ్మద్, ముంతాజ్ హుస్సేన్, పెద్దవూట్ల భూపతిరెడ్డి, దాసరి పద్మారెడ్డి, రామడుగు బాల్‌రాజ్‌తో పాటు అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఏగరడం ఖాయమనీ,దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోల సాయిలుగౌడ్, మ్యాక మల్లేశం, జనగామ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు కమలాకర్ యాదవ్,ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన ధాన్యం

గజ్వేల్, మే 10: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డుపై పంటను ఆరబెట్టుకోవడానికి పోసిన ధాన్యం శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కొట్టుకుపోయింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, సాయంత్రానికి ఒక్కసారిగా వర్షం కురవడం, ప్రజ్ఞాపూర్, గజ్వేల్‌లో వర్షం లేకపోవడం గమనార్హం.

విద్యతో ఉజ్వల భవిష్యత్

మెదక్ అర్బన్, మే 10: ఉజ్వల భవిష్యత్ కోసం విద్య ఒక ముఖ్యమైన సాధనమని జిల్లా ఎస్పీ బాలస్వామి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్స కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చదువు అనే సాధనంతో జీవితంలో ఏదైనా సాధించవచ్చొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ గణపతి, అధ్యాపకులు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

జిన్నారం, మే 10: మోడల్ పాఠశాలలోని జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. బొల్లారం మోడల్ పాఠశాలలోని జూనియర్ కళాశాలలో ఫస్టియర్ అడ్మిషన్ల కోసం ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో మొదటి దఫా అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

అంబలి కేంద్రం ప్రారంభం

గజ్వేల్, మే 10: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబునాయక్ ప్రారంభించారు. వారితో వాసవీ క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి నవీన్, యూత్‌క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్‌కుమార్ వెంకటేశంగుప్తా ఉన్నారు.

ఈ నెల 27న అవిశ్వాస తీర్మాణం

మిరుదొడ్డి, మే 10: మిరుదొడ్డి మండల ఎంపీపీ గజ్జల సాయిలుపై గత నెలలో సిద్దిపేట ఆర్డీవోకు అవిశ్వాస తీర్మాణపత్రాన్ని అందించిన విషయం తెలిసిందే. మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలకు ఈనెల 27 అవిశ్వాసంపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అవిశ్వాస తీర్మాణంపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిసింది. మండలంలోని ఎడుగురు ఎంపీటీసీలకు అవిశ్వాస ప్రతిపాదన తీర్మాణ పత్రాలను అందజేశారు

బోనఫైడ్‌కు ఫీజ్ వసూల్

● మిరుదొడ్డి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నిర్వాకం

మిరుదొడ్డి, మే 10: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ బోనఫైడ్‌ను ఎలాంటి ఫీజ్ తీసుకోకుండా ఇవ్వాలి. మిరుదొడ్డి మోడల్‌స్కూల్లో మాత్రం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారు. నిరుపేద విద్యార్థుల నుంచి రూ. 100 తీసుకుని బోనఫైడ్లను ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి మిరుదొడ్డి మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల నుంచి బోనఫైడ్ కోసం ఫీజ్ వసూల్ చేస్తున్నట్లు మీడియా దృష్టికి విద్యార్థులు, తల్లితండ్రులు తీసుకువచ్చారు. కొంత మంది విద్యార్థులు వద్ద డబ్బులు లేకపోవడంతో తల్లితండ్రులకు ఫోన్‌చేసి ఫోన్‌పే ద్వారా డబ్బులు తెప్పించుకున్నారు. ఈ విషయం విలేకరులకు తెలియడంతో ముగ్గురు విద్యార్థులకు డబ్బులను తిరిగి ఇచ్చేసినట్టు సమాచారం.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ



లీకేజీతో వృథాగా పోతున్న నీరు

మద్దూరు, మే 10: మండలకేంద్రంలోని డంపింగ్ యార్డు ఎదురుగా ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసమై నీరు వృథాగా పోతున్నది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటికి ఇబ్బందులుపడుతున్న ఈ సమయంలో నీళ్లు పోతున్నా, అధికారలు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా లీకేజీని సరిచేయాలని కోరుతున్నారు.

'వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకం'

గజ్వేల్, మే 10: వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకమని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ సాయికిరణ్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ నర్సుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ.. రోగి ప్రాణాలను కాపాడేది డాక్టర్ అయితే ధనిక, బీద తారతమ్యం లేకుండా సేవలు అందించేది నర్సులు అన్నారు. వారితో నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతికుమారి, సీనియర్ హెడ్ నర్సు రోజ్‌మేరీ, వరలక్ష్మి, రాధా, సుమజ్యోతి, అరుణ, నర్సింగ్ ఆఫీసర్‌స శశికళ, పోచమణి, రోజ్‌లిండ్, వరలక్ష్మి, శ్రీలత, కనకలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


● తొగుట సీఐ లతీఫ్



కుకునూరుపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కుకునూరుపల్లి, మే 10: ప్రజలందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని తొగుట సీఐ లతీఫ్ సూచించారు. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌తో కలిసి తొగుట సీఐ లతీఫ్ కుకునూరుపల్లి మండల కేంద్రం, మాత్‌పల్లిలో కేంద్ర బలగాలతో కలిసి శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరగాలని, ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం'



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

గజ్వేల్, మే 10: కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తానని ప్రకటించిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తొలగిస్తానని చెబుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చిందని, మూడోసారి కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగే అవకాశాలున్నాయన్నారు. వారితో సీపీఎం గజ్వేల్ ఏరియా నాయకులు సందిటి రంగారెడ్డి, బండ్ల స్వామి, ఎల్లేశ్వరం నర్సింలు, మాసాన్‌పల్లి కనకయ్య, మల్లేశం తదితరులున్నారు.

మోదీ నాయకత్వంతోనే దేశం అభివృద్ధి

● బీజేపీ నాయకులు

వర్గల్, మే 10: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంతోనే దేశం అభివృద్ధి చెందిందని బీజేపీ వర్గల్ మండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి అన్నారు. బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే జరిగిందన్నారు. బీజేపీ విజయం సాధించి మోదీ మూడోసారి హ్యాట్రిక్ సాధించబోతున్నరన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీరాం శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, జయమ్మతో తదితరులు ఉన్నారు.

● గజ్వేల్: మాదిగల ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదని ఎమ్మార్పీఎస్ నాయకుడు ముంద్రాతి కృష్ణ, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు షైన రాములు అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంద కృష్ణ నేతృత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపి, ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక కమిటీని నియమించారన్నారు. ఎస్సీ వర్గీకరణ 100శాతం పూర్తి అయిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీ ప్రధాని అయితేనే ఎస్సీ వర్గీకరణకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పిస్తారన్నారు. వారితో బీజేపీ పట్టణాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, బీజేపీ నాయకులు కొలుపుల నరేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, రవి, కరుణాకర్ పాల్గొన్నారు.



గజ్వేల్: ముట్రాజ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున ప్రచారం



ములుగు: చిన్నతిమ్మాయపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ములుగు, మే 10: బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తాజా మాజీ సర్పంచ్ హంస మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని వంటిమామిడి, చిన్నతిమ్మాయపల్లిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అందాల్సిన పథకాలు పూర్తిగా బంద్ చేసిందన్నారు. ప్రచారంలో వెంకటేశ్‌యాదవ్, దేశాలు, కృష్ణ, లింగయ్యయాదవ్‌తో పాల్గొన్నారు.

● మర్కుక్: మండలంలోని చేబర్తిలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని గెలిపించాలని చేబర్తి గ్రామశాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని మాయమాటలు చెప్పినా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనసులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు చాట్లపల్లి బాలనర్సయ్య, పార్టీ సీనియర్ నాయకులు బబ్బూరి జగదీశ్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ ఎస్సీసెల్ అధ్యక్షుడు శమ్మని భాస్కర్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

● వర్గల్: రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ వల్లె పల్లెలన్ని పచ్చదనంతో కళకళలాడుతున్నాయని వర్గల్ మండల తునికిఖాల్సా తాజా మాజీ సర్పంచ్ కటికే సంధ్యా జానీ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి మద్దతుగా గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఆయన వెంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

● డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

ములుగు, మే 10: రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ములుగు మండలం బైలంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనవెంట పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు యంజాల ఐలేష్‌యాదవ్, ప్రభాకర్, స్వామియాదవ్, స్వామిగౌడ్, కిరణ్ యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

● కుకునూరుపల్లి: మెదినిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో భూంరెడ్డి, గాడిపల్లి భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, తూం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● గజ్వేల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మైనార్టీలు సయ్యద్ మతీన్ ఆధ్వర్యంలో నర్సారెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారితో నాయకులు సయ్యద్ మతీన్, అజహార్, హుస్సేన్, ముక్తార్ తదితరులున్నారు.



గజ్వేల్: నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నర్సారెడ్డి

● తొగుట: మండలంలోని గోవర్ధనగిరి తాజా మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం ముదిరాజ్ శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, తొగుట ఎంపీపీ లతా నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, చెరుకు విజయ్‌రెడ్డి, బుర్ర నర్సింహులు గౌడ్, గంట రవిందర్, ఊశయ్యగారి రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలి

● సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రసాద్



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ప్రసాద్

గజ్వేల్, మే 10: జీవితంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. ప్రసాద్ పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 26వ వార్షికోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీహెచ్. ప్రసాద్ మాట్లాడుతూ.. జీవితం నడిచే దారి లాంటిదని, దారిలో అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. కళాశాలకు కో-ఎడ్యుకేషన్ తిరిగి మంజూరైన సందర్భంగా కళాశాల సిబ్బంది కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమానికి మరో అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ జువాలజి విభాగ ప్రొఫెసర్ ఎ.వి రాజశేఖర్ మాట్లాడుతూ.. జీవితం ఎంతో విలువైనదని, సమయాన్ని వృథా చేయకుండా విజయం వైపుగా దూసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంచి ఆహారపు అలవాట్లు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆయా కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి దాసరి రామయ్య పేరు మీదుగా బంగారు పతకాలను దాసరి శ్యాంకుమార్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ సభ్యులు లక్ష్మణ్, గోపాలరెడ్డి, పద్మజ్యోతి, సుభాష్ చంద్రబోస్, నరేశ్‌బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతిరావు, కళాశాల అధ్యాపకులు రమేష్‌బాబు, భవాని, బాలరాజు, విజయభాస్కర్‌రెడ్డి, రాంచంద్రం, పెద్దిరాజు, కవిత, లక్ష్మీనర్సయ్య, ఓం ప్రకాశ్, మార్కండేయ, విష్ణుమూర్తి, రాజు, కైలాష్, సాయి క్రిష్ణ, శివశంకర్, రాజశేఖర్, కమలాకర్, లావణ్య, పద్మ తదితరులున్నారు.

మాట నిలుపుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

● సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, మే 10: ఇచ్చిన మాట నిలుపుకునే సత్తా దేశంలో కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. శతాబ్దానికి పైగా ప్రజల మనస్సుల్లో నిలిచి, ప్రజా సేవలో నిమగ్నమైందన్నారు. శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌తో కలిసి ఆయన జోగిపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. క్లాక్ టవర్ వద్ద కార్నర్ మీటింగులో ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మిగిలిన ఆ ఒక్క గ్యారంటీని కూడా త్వరలోనే అమలు చేసి తీరుతామన్నారు. గత పదేళ్లుగా వెనుకబడిపోయిన అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం 100 రోజుల్లోనే సుమారు రూ.200కోట్లతో నర్సింగ్ కళాశాల, 100పడకల ఆసుపత్రి, పట్టణంలో వ్యాపార వాణిజ్య పెరుగుదల కోసం అజ్జమర్రి వద్ద రూ.100 కోట్లతో మంజీరా నదిపై వంతెన నిర్మాణం చేపట్టానన్నారు. వందేళ్ల కాంగ్రెస్ పార్టీని చూసి జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇదిలా ఉండగా బసవేశ్వరా జయంతి సందర్భంగా జోగిపేట వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి మంత్రి దామోదర్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, దాకూరి శంకర్, హరికృష్ణగౌడ్, దుర్గేష్, చందర్, నాని, నాయకులు డీ జీ వెంకటేశం, ప్రవీణ్, రాజశేఖర్, మధు పాల్గొన్నారు


జోగిపేటలో బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసిన దామోదర్

సురేష్‌షెట్కార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

నారాయణఖేడ్/జహీరాబాద్/పెద్దశంకరంపేట/రాయికోడ్/టేక్మాల్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి, మల్కాపూర్, మూసాపేట్, శివయ్యపల్లి గ్రామాల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన పేద వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. చేతి గుర్తు ఓటు వేసి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌షెట్కార్, ఖేడ్ ఎన్నికల ఇన్‌చార్జి శశికళ యాదవ్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు రాయిని మధు, రాజేందర్‌గౌడ్, విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, దానంపల్లినారాగౌడ్, దాచా సంగమేశ్వర్, సురేందర్‌రెడ్డి, విగ్రాం వేణుగోపాల్‌రెడ్డి, అలుగుల సత్యనారాయణ, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, అంజిరెడ్డి, భానుగౌడ్, విఠల్, జైహింద్‌రెడ్డి పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కర్ణాటక మున్సిపల్‌శాఖ మంత్రి రహీంఖాన్ పాల్గొన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్న పాలకులకు ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. ఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్ద తండా, కల్హేర్ మండలం కొత్త కుంట తండా, రాపర్తి, నిజాంపేట మండలం నాగ్‌ధర్ పరిధిలోని రాంచందర్ తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తమ అనుచరులతో కలిసి జిల్లా ప్రణాళిక మండలి మాజీ సభ్యుడు నగేష్ షెట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాహెర్‌అలీ, మాజీ ఎంపీపీ మల్లేశం, ఎర్ర రవి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నెహ్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు. మంగల్‌పేటలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ బాసిత్ పటేల్ సిరూర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్, మండల యువజన అధ్యక్షుడు సంగమేశ్వర్ ప్రచారం చేశారు.

ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎద్దేవా చేస్తున్న కేసీఆర్

● రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

సిద్దిపేట అర్బన్/సిద్దిపేట రూరల్/నారాయణరావుపేట/నంగునూరు, మే10 : ఉచిత బస్సు సౌకర్యాన్ని మాజీ సీఎం కేసీఆర్ ఫ్రీ బస్సు సర్కస్ కంపెనీ అంటూ ఎద్దేవా చేస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట, చిన్నకోడూరు, నంగునూరు కేంద్రాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహిళలకు రూ.2500, నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల నిర్మాణానికి నిధులు, కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు విక్రయించిందన్నారు. ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతోందన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఎన్నికల్లో బీజేపీని బొందపెట్టాలని ప్రజలకు సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కేసీఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కాంలో జైల్లో ఉందని, ఆమెపై మహిళలు ఎవరూ సానుభూతి చూపడం లేదన్నారు. బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిస్తే కవితను జైలు నుంచి విడిపించుకునేందుకు బీజేపీ ఎంపీ సీట్లను తాకట్టు పెడతారని ఆరోపించారు. బీఆర్ఎస్ బీజేపీకి కొమ్ము కాస్తోందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఏజెంట్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరించారు. చింతమడక గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, నారాయణరావుపేట మాజీ సర్పంచ్ రంగాగౌడ్ మంత్రి సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బర్ల రాంచంద్రం, నాయకులు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కొండా సురేఖ

ఆశీర్వదిస్తే.. అభివృద్ధి చేస్తా..

● మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి
● చేగుంటలో రోడ్ షో

చేగుంట, మే 10: మెదక్ పార్లమెంట్‌లో నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తనను మెదక్ ఎంపీగా ఆశీర్వదిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి అన్నారు. శుక్రవారం చేగుంటలో నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ.. తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, బూటకపు హామీలు ఇచ్చే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. పేద పిల్లల చదువు కోసం తనవంతు ట్రస్టు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను మెదక్ జిల్లా ప్రజలు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, మాయ మాటలు చెప్పి మోసం చేసే బీజేపీలను నమ్మవద్దని పేర్కొన్నారు. గతంలో మెదక్ ఎంపీగా రెండుసార్లు తనను గెలిపించారని, నేడు వెంకట్రామారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా వెంకట్రామారెడ్డి ఉంటే మెదక్ పార్లమెంటు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతులు అన్ని విధాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి, జడ్పీటీసీ మోదం శ్రీనివాస్, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజిరెడ్డి, సోమ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, పట్నం తానేష, కొండల్‌రెడ్డి, డిష్ రాజు, అన్నం రవి, ల్యాబ్ రవి తదితరులు పాల్గొన్నారు.


చేగుంటలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న దుబ్బాక్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి

సిద్దిపేటను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపింది బీఆర్ఎస్

చిన్నకోడూరు, మే 10: సిద్దిపేటను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీ నుంచి, చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పొన్నాల నర్సయ బీఎస్పీ నుంచి శుక్రవారం సిద్దిపేటలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ఫేక్ ప్రచారాలను నమ్మవద్దని యువతకు పిలుపునిచ్చారు. యువత ఉజ్వల భవిష్యత్తు బీఆర్ఎస్, కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రవీందర్‌రెడ్డి, పర్శరాములు, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

హత్నూర: బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దౌల్తాబాద్, నస్తీపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా ముంచిందన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపుతోందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ వావిలాల నర్సింలు, చంద్రాగౌడ్, దామోదర్‌రెడ్డి, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు అజ్జు, యువత అధ్యక్షుడు కిషోర్, శివశంకర్‌రావు, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, వీరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

మనోహరాబాద్: మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ హేమాలతశేఖర్‌గౌడ్ కోరారు. మనోహరాబాద్ మండలం గౌతోజీగూడెంలో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్‌ల దొంగ హామీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేష్, మాజీ ఉప సర్పంచ్ రేణుకుమార్, వెంకటేశ్వర్లు, నాయకులు సత్యనారయణ, వెంకటేష్, నాగేష్, ఆనంద్ ఉన్నారు.

తెలంగాణ హక్కులు, అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

హవేళిఘణపూర్: తెలంగాణ రాష్ట్ర హక్కులు, అభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వాడి, రాజిపేట, రాజిపేట తండా, కొత్తపల్లి గ్రామాల్లో వెంకట్రామారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయారని మరోసారి ఓటు వేసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కేసీఆర్ బలపర్చిన వెంకట్రామారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మానిక్యరెడ్డి, గోపాల్‌రావు, మాజి సర్పంచ్‌లు సాయిలు, మహిపాల్ రెడ్డి, యామిరెడ్డి, సాయాగౌడ్, సిద్ధిరెడ్డి, శ్రీనునాయక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

నిజాంపేట: ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వెంకట్రామారెడ్డికి మద్దతుగా నిజాంపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని మళ్లీ నమ్మితే గోస పడతామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, చలిమేటి నాగరాజు, సంపత్, మావురం రాజు, రంజిత్ గౌడ్, ఎండి ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ బీఅర్ఎస్‌దే

కుకునూరుపల్లి: అవినీతికి ఓటేయకుండా అభివృద్ధి చేసే వారికి ఓటేయాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం లకుడారం గ్రామంలో ప్రచారం చేశారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో చేసిన అభివృద్ధి పనులు ఏమీలేవన్నారు. కేసీఆర్‌తోనే అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణాశర్మ, వైస్ ఎంపీపీ దేవి రవీందర్, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, కోలా సద్గుణ, అమరేందర్, భగవాన్, మాజీ సర్పంచ్‌లు కిరణ్, మహిపాల్, దశరథం, నాగరాజు, దేవి నర్సింలు, కంకణాల మల్లేశం, ఈగ స్వామి, కానుగుల కరుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు

దుబ్బాక/మిరుదొడ్డి: రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్లు పల్లె మీనా, ఆస యాదగిరి, మిరుదొడ్డి వైస్ ఎంపీపీ పోలీస్‌రాజు, ఎంపీటీసీ లక్ష్మీమల్లయ్య అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 15, 14వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మిరుదొడ్డిలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి మిత్రబృందం సభ్యులు రజిత, రామచందర్‌రావు, రాజశేఖర్‌రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింలు, గ్రామశాఖ అధ్యక్షుడు బాబు, మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, తుమ్మల బాల్‌రాజు, లింగం, రాములు, నగేష్‌రెడ్డి, వెంకటయ్య, రాధాకృష్ణ, కనకయ్య,శేఖర్, ఎల్లం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

గుమ్మడిదల: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, చిమ్ముల నరసింహారెడ్డి, ఆంజనేయులు యాదవ్, సూర్యనారాయణ, వాసుదేవరెడ్డి, ఆకుల సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అమ్మగారి రవీందర్‌రెడ్డి, అమ్మగారి సదనందర్‌రెడ్డి, స్టార్ సంజీవరెడ్డి, బండల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

● దేశసంపద ధనిక వర్గాల చేతుల్లోకి..
● రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం: కోదండరాం


చక్కెర పరిశ్రమను పునరుద్ధరించాలని కోరుతూ కోదండరాంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

జహీరాబాద్, మే 10 : బీజేపీ అవలంబిస్తున్న వైఖరితో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని టీజేఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీకి నిర్దిష్టమైన ప్రణాళిక లేదని, అభివృద్ధిపై మాట్లాడటం లేదన్నారు. ప్రజల్లో విద్వేశాలు, భావోద్వేగాలను సృష్టిస్తూ చిచ్చుపెట్టి ప్రయోజనాలను పొందేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను ధనిక వర్గాల చేతుల్లోకి వెళ్లే విధంగా చేసిందన్నారు. జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజలు, రైతులపై పన్నుల భారం మోపిందని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ కంపెనీలకు చెందిన అధినేతల ఆస్తులు రెట్టింపు స్థాయిలో పెంచిన ఘనత బీజేపీకి దక్కిందన్నారు. అదానీ,అంబానీ ఆస్తులను పెంచిందన్నారు. దేశవ్యాప్తంగా 50కోట్ల మంది ప్రజలు కేవలం 6% ఆదాయాన్ని అనుభవిస్తుండగా మిగతా మొత్తం కార్పొరేట్ శక్తులే అనుభవిస్తున్నాయని తెలిపారు. దీంతో దేశంలో విపరీతమైన అసమానతలు పెరిగాయని వాపోయారు. నోట్ల రద్దుతో పరిశ్రమలపై ప్రభావం పడి మూతపడగా, కార్మికుల బతుకులు అధ్వానంగా మారాయని విచారం వ్యక్తం చేశారు. 2014 తర్వాత బీజేపీ పన్నుల పేరిట రూ.58 లక్షల కోటన్లు ప్రజల వద్ద వసూలు చేశారని, అందులో నుంచి రూ.16 లక్షల కోట్లను కార్పొరేట్ శక్తులకు రుణమాఫీ చేసిందని కోదండరాం గుర్తుచేశారు. ప్రభుత్వ ఆస్తులను తక్కువ ధరకే విక్రయిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే దిశగా బీజేపీ చేస్తున్న కుట్రలను ఓట్లతో తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు ఓటేయాల్సిన అవసరం ఉందన్నారు. 2013 భూచట్టానికి తూట్లు పొడవడంతో నిమ్జ్ నిర్వాసిత రైతుల మెడమీద కత్తి వేలాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణను నిలిపివేసి, జహీరాబాద్ ప్రాంతంలో మూతపడ్డ చక్కెరపరిశ్రమను పునరుద్ధరించేలా చర్యలు చేపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పలువురు రైతులు, కార్మికులు చక్కెర పరిశ్రమను పునరుద్ధరించాలని కోరుతూ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆశప్ప, టీజేఎస్ నాయకులు, రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.1.90లక్షల సీజ్

గజ్వేల్, మే 10: గజ్వేల్ మండల పరిధిలోని మక్తమాసాన్‌పల్లి సమీపంలోని బేగంపేట పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.1.90లక్షలను సీజ్ చేసినట్లు ఎస్ఐ భువనేశ్వర్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున సర్వైలెన్స్ సిబ్బందితో కలసి ఎస్ఐ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న తూప్రాన్‌కు చెందిన మహ్మద్ ఖాదర్ వద్ద రూ.88,300, మహ్మద్ వలీయొద్దీన్ వద్ద రూ.50,100, మహ్మద్ బాబు వద్ద రూ.51,800 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. నగదును కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపి నగదును రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.


నగదును సీజ్ చేస్తున్న పోలీసులు

డెంటిస్ట్ అరవింద్‌కు అరుదైన గౌరవం

● ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా సౌత్‌ఆఫ్రికాకు ఆహ్వానం

సిద్దిపేట టౌన్, మే 10: సిద్దిపేట పట్టణానికి చెందిన తెలంగాణ డెంటల్ ఆస్పత్రి డాక్టర్ అరవింద్‌కు అరుదైన గుర్తింపు లభించింది. సౌత్‌ఆఫ్రికాలోని స్కూల్ ఆఫ్ డెంటిస్ట్ కాలేజ్, మెడిసిన్ అండ్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ రువాండా నుంచి ఆహ్వానం అందింది. యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబ్రహంహెచ్ఎమిటికె నుంచి బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీకి సంబంధించిన ఫైనల్ పరీక్షల్లో ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ నిర్వహణకు రావాలని కోరింది. ఆ ఆహ్వానంలో ఈ నెల 13 నుంచి 17 వరకు ఫైనల్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. అరవింద్‌కుమార్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా పాల్గొనడంతో పాటు పరీక్షలకు సంబంధించి క్లినికల్, ల్యాబ్ నిర్వహణ, మూల్యాంకనం కూడా నిర్వహించనున్నారు. రాష్ట్రం నుంచి హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ రువాండాకు వెళ్లడం పట్ల సిద్దిపేట వైద్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట బిడ్డగా ఈ ప్రాంత ఖ్యాతిని చాటుతున్న అరవింద్‌ను ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు సిద్దిపేట ప్రజలు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించి, రాష్ట్ర, దేశ ఖ్యాతిని చాటాలని కాంక్షించారు.


అరవింద్

యాదగిరిగుట్ట బస్సు సర్వీసును ప్రారంభించాలి

● భక్తులు, ప్రయాణికుల డిమాండ్

మాసాయిపేట, మే 10: మెదక్ నుంచి యాదగిరిగుట్టకు నడిచిన మెదక్ - యాదగిరిగుట్ట షటిల్ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, పలు గ్రామాల ప్రజలు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కొనసాగిన మెదక్ - యాదగిరిగుట్ట షటిల్ బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు ఒక్కసారిగా నిలిపివేయడంతో ప్రయాణికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ బస్సులో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలకు గురవుతున్నారు. ఒకేసారిగా ఉదయం, సాయంత్రం వేళలో నడిచే ఈ బస్సు సర్వీసులను వెంటనే ప్రారంభించాలని ఆయా సంఘాల నాయకులు, భక్తులు, ప్రయాణికులు కోరుతున్నారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నారు.



ఏపీ సీఎం జగన్

అబ్బ చా!

అవినాశ్ ఎలాంటి వాడో అందరికీ తెలుసు..

అవినాశ్ నాకన్నా 13 ఏళ్ల చిన్నపిల్లోడు. మా అందరికన్నా చిన్నపిల్లోడు.. ఈ పిల్లాడి జీవితం నాశనం చేయడం కోసం చంద్రబాబు దగ్గర నుంచి అందరూ కుట్రలు పన్నుతున్నారు. అవినాశ్ ఎలాంటి వాడో మీ అందరికీ తెలుసు.

నీకోసం త్యాగం చేశానని బైబిల్‌పై ప్రమాణం చేస్తా

నేను డబ్బు, పోస్టు అడిగానని ప్రమాణం చేయగలరా?.. నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఎవరు?

- రాజకీయ కాంక్ష ఉంటే వైసీపీని హైజాక్ చేయలేనా?
- అవినాశ్‌రెడ్డి చెప్పిన మాటలకు కన్విన్స్ అవడానికి నువ్వెవరు?
- నువ్వేమైనా రాజ్యాంగమా?
- జగన్‌ను నిలదీసిన షర్మిల
- పెయిడ్ ఆర్టిస్టులకు కుక్క బిస్కెట్లు వేసి మరీ నాపై నిందలు
- మీడియా సమావేశంలో కన్నీరు పెట్టిన షర్మిల



కడప, మే 10(ఆంధ్రజ్యోతి): 'నీకోసం నేను త్యాగం చేశానని బైబిల్ మీద ప్రమాణం చేస్తా.. నేను డబ్బు, పోస్టు అడిగానని మీరు ప్రమాణం చేయగలరా..?' అని పీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలరెడ్డి తన సోదరుడు ఏపీ సీఎం వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. కడప డీసీసీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. షర్మిలకు రాజకీయ కాంక్ష ఉన్నందుకే వైఎస్ కుటుంబంలో విభేదాలు వచ్చాయని ఇటీవల ఒక టీవీ చానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. షర్మిలను ప్రోత్సహిస్తే అది నెపోటిజం, కరప్షన్‌కు దారితీస్తుందనడంపై మండిపడ్డారు. 'నేను పాదయాత్ర చేసినపుడు మీరు జైల్లో ఉన్నారు. మొత్తం పార్టీ నా చుట్టూనే ఉంది.. నాకు రాజకీయ కాంక్ష ఉంటే వైసీపీని అప్పుడే హైజాక్ చేయలేనా? జగనన్న వస్తాడని కాలికి బలపం కట్టుకొని తిరిగింది నేను కాదా?' అని షర్మిల ప్రశ్నించారు. అసలు తనని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఎవరని నిలదీశారు. సమైక్యాంధ్ర ఉద్యమం, తెలంగాణలో ఓదార్పు యాత్ర, బైబై బాబు క్యాంపెయిన్ వంటి కార్యక్రమాలు ఎవరు అడిగితే చేశానని అన్నారు. 'మిమ్మల్ని ముఖ్యమంత్రి చేసే వరకు నేను చేసింది త్యాగమే. మీ కోసం జీవితాన్ని త్యాగం చేసిన నన్ను రాజకీయల కోసం నెపోటిజం అంటారా ?' అని గద్గద స్వరంతో ప్రశ్నించారు. రాజకీయంగా వ్యతిరేకించినందుకు తనపై తప్పుడు ప్రచారం చేయించిన జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. పెయిడ్ ఆర్టిస్టులకు కుక్క బిస్కెట్లు వేసి మరీ నిందలు వేశారంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు. ఒకే జనరేషన్‌కు చెందిన రాజారెడ్డి, జయమ్మ, సౌభాగ్యమ్మ, వివేకా రాజకీయాల్లో ఉన్నప్పుడు లేని నెపోటిజం.. ఇప్పుడు ఎందుకు వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, తన భర్త ఇప్పటిదాకా పైసా సాయం అడగలేదని, దమ్ముంటే తాము అడినట్లు నిరూపించాలని సవాలు విసిరారు. ఇక, జగన్ మానసిక పరిస్థితి బాలేదని, ఆయనకు చంద్రబాబు పిచ్చి పట్టిందని షర్మిల అన్నారు. అందుకే తనతోపాటు సునీత, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరినీ చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలని జగన్ అంటున్నారని తెలిపారు. అవసరానికి మాటలు మార్చే జగన్‌కు విలువలు, విశ్వసనీయత లేవని తేల్చిచెప్పారు. వైఎస్సార్ మరణంలో రిలయన్స్ హస్తం ఉందని ఆరోపించిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక ఆ సంస్థకు చెందిన వారిని రాజ్యసభకు పంపారని గుర్తు చేశారు. అలాగే, వివేకానంద వ్యక్తిగత జీవితంపై దుష్ప్రచారాలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ పేరు చార్జీషీట్‌లో చేర్చేలా చేసిన వారికి పదవులు ఇచ్చింది జగన్ అని వివరించారు.

దొంగ మాటలు పిచ్చోళ్లు నమ్ముతారు

అవినాశ్ రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలు చూసి వివేకా హత్యకు ఆయనకు సంబంధం లేదని కన్విన్స్ అయ్యాయని జగన్ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినాశ్ నిర్దోషి అని కన్విన్స్ అవడానికి నువ్వు ఎవరు? నువ్వు ఏమైనా రాజ్యాంగమా? చట్టమా? అని మండిపడ్డారు. నిర్దోషులు అయితే సీబీఐకి ఎందుకు తప్పించుకుని తిరుగుతున్నారు. దొంగ ఎప్పుడైనా దొంగ అని చెబుతాడా.. దొంగ మాటలు పిచ్చోళ్లు నమ్ముతారు.. అంటే ఇక్కడ జగన్ పిచ్చోడు కాదా?. అని షర్మిల పేర్కొన్నారు. ఇక, వైఎస్ జగన్ అవినీతి చక్రవర్తి అని, రాష్ట్రంలో అవినీతి క్యాన్సర్‌లా విస్తరిస్తూ ప్రజలను మింగేస్తోందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు న్యాయ నవ సందేహాల పేరుతో రాష్ట్రంలో అవినీతిపై సీఎం జగన్‌కు ఆమె ఓ బహిరంగ లేఖ రాశారు. ఇసుక దందా, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి అంశాలపై ఈ లేఖలో ప్రశ్నించారు.

భారతి నన్ను నరికేస్తారో.. షర్మిలను నరికేస్తారో?

- మాకు ప్రాణహాని ఉంది..
- అన్నిటికీ తెగించి పోరాడుతున్నాం
- నా పిల్లలకు వీలునామా రాసి వచ్చా
- వివేకా కుమార్తె సునీత వ్యాఖ్యలు



ప్రొద్దుటూరు, మే 10: 'భారతి నన్ను నరికేస్తారో... షర్మిలను నరికేస్తారో తెలియదు. సింగిల్ ప్లేయర్‌గా ఉండాలంటే అదొక్కటే వాళ్లకు అవకాశం. నేనైతే నా పిల్లలకు వీలునామా రాసి వచ్చాను. అన్నీ తెగించే మీ ముందుకొచ్చాను. పులివెందులలో సింగిల్ ప్లేయర్‌గా అవినాశ్ ఉండాలని వివేకాను దారుణంగా చంపేశారు' అని ఆయన కుమార్తె డాక్టర్ సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఆమె విలేకరులతో మాట్లాడారు. భారతి మళ్లీ అదే మాటలు అంటోందంటే మళ్లీ హత్యలు చేయడానికి వాళ్లకు ప్లానుందా అని ప్రశ్నించారు. అవినాశ్‌కు ఎప్పటికైనా సమస్య సృష్టిస్తారేమోనని, జగన్‌ను ఎదిరించగల సత్తా ఉందనే భయంతోనే వివేకాను హత్య చేశారని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ అదే మాట్లాడుతున్నారంటే.. వారికి ఇంకో ప్లాన్ ఉన్నట్లుందని ఆరోపించారు. తనకు, తన భర్తకు ఎప్పుడైనా ఎమైనా కావచ్చని సునీత ఆందోళన వ్యక్తం చేశారు.



బాబు కోసం కాంగ్రెస్ కుట్రలు

- కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి..చంద్రబాబు మనిషి
- ఆ పార్టీకి ఓటు మన కళ్లు మనమే పొడుచుకున్నట్లు
- అవినాశ్ చిన్నపిల్లాడు: మరోసారి జగన్ సమర్థన

పుత్తూరు, మే10(ఆంధ్రజ్యోతి)/కడప(ఎర్రముక్కపల్లె), మంగళగిరి : తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని గెలిపించడం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని సీఎం జగన్ అన్నారు. చిన్నాన్న వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు, ఎంపీ అవినాశ్‌రెడ్డిని చిన్నపిల్లాడు అంటూ మరోసారి వెనుకేసుకువచ్చారు. శుక్రవారం కడప, గుంటూరు జిల్లా మంగళగిరి, తిరుపతి జిల్లా పుత్తూరుల్లో జరిగిన ప్రచార సభల్లో జగన్ మాట్లాడారు. కడప సభలో కాంగ్రెస్ పార్టీపై జగన్ విరుచుకుపడ్డారు. "రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్ బరితెగించింది. వైసీపీ ఓట్లు చీల్చడం ద్వారా చంద్రబాబుకు, ఎన్డీయే కూటమికి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ఆ పార్టీ రాష్ట్రంలో రంగ ప్రవేశం చేసింది. ఎన్నికల వేళ కాంగ్రెస్ నేతలు రాష్ట్రానికి ఎందుకు వచ్చారో ఆలోచించాలి. చంద్రబాబు రాజకీయాల్లో ఇది భాగం. ఆయన మనిషి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. చంద్రబాబు పగలు బీజేపీతో, రాత్రి కాంగ్రెస్‌తో కాపురం చేస్తారు. వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్నప్పుడు ఎవరితో అయితే యుద్ధం చేశారో, వారితోనే ప్రస్తుతం వైఎస్ వారసులమని చెప్పుకొంటున్నవారు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నా"రంటూ షర్మిలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఓట్లు చీల్చి చంద్రబాబును గెలిపించడం కోసం కోసమే ఇదంతా చేస్తున్నారని జగన్ ఆరోపించారు. వైఎస్ మరణం తరువాత ఆయన పేరును చార్జిషీట్‌లో పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. ఇప్పుడేమో చార్జిషీట్‌లో మన మంతట మనమే వైఎస్ పేరు చేర్చామని కొత్త కథలు చెబుతున్నారంటూ షర్మిలను ఉద్దేశించి మండిపడ్డారు.

ఇసుక అక్రమ తవ్వకాలు తక్షణం ఆగాలి

- జగన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలను తక్షణం నిలిపివేయాలని జగన్ సర్కార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మైనింగ్ జరిగే ప్రాంతాలకు వెంటనే వెళ్లి ఈ తవ్వకాలను ఆపేయించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్‌ను నిలిపివేశారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆదేశించింది. అక్రమ మైనింగ్‌పై తాము తగిన చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. 'మీ చర్యలు అన్నీ కాగితాలపై కనిపిస్తున్నాయి. కాని ఆచరణలో కనిపించడం లేద'ని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఏపీ ఎన్నికలపై.. తెలంగాణలో బెట్టింగ్..!

హైదరాబాద్, మే10 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 13న తెలుగు రాష్ట్రాల్లోనూ పోలింగ్ జరగనుంది. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నప్పటికీ ఇక్కడంతా ఏపీ ఎన్నికలపైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఓట్లు, ప్రాంతంతో సంబంధం లేకుండా ఈ సారి ఎన్నికల్లో ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే అంశంపైనే చర్చ జరుగుతోంది. అంతేకాదు ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే అంశంపై ఏకంగా బెట్టింగ్‌లు వేస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి, అమీర్‌పేట, బంజారాహిల్స్ జూబ్లీహిల్స్, మల్కాజ్‌గిరి సహా రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లోని ఏపీ, తెలంగాణ ప్రజల్లో ఈ చర్చ మరింత ముదురుతోంది. ఎన్నికలకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది.

బటన్ కుట్రలు బద్దలు!

ఏపీలో జగన్నాటకం బయటపెట్టిన ఎన్నికల కమిషన్.. జనవరి-మార్చి మధ్య 6 పథకాలకు బటన్ నొక్కుడు

- ఖాతాల్లో జమ చేయకుండా జాప్యం
- పోలింగ్‌కు ముందు వేసి లబ్ధికి కుట్ర
- హైకోర్టు ఇచ్చిన వెసులుబాటుతో అర్ధరాత్రి హంగామా
- అనుమతి కోసం ఈసీకి సీఎస్ లేఖ
- వరుస ప్రశ్నలు సంధించిన ఈసీ
- జనవరి-మార్చి మధ్య ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఇప్పుడే నిధులెలా వచ్చాయి?
- గతంలో ఎప్పుడు జమ చేశారు?
- ఇన్ని నెలలాపి ఇప్పుడు అర్జంట్ ఏమిటి
- బదులివ్వాలని సీఎస్‌కు ఈసీ ఆదేశాలు
- సీఎస్ జవాబుతో కుట్రపై ఇంకా స్పష్టత
- పోలింగ్ తర్వాతే జమ చేయాలి: ఈసీ

అమరావతి, మే 10 (ఆంధ్రజ్యోతి): నే........రుగా పడాల్సిన డబ్బులు ఎక్కడాగిపోయాయి? బటన్ నొక్కిన నాలుగు నెలలకు కూడా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఎందుకు జమ కాలేదు? కావాల్సిన కాంట్రాక్టర్లకు వేల కోట్లు చెల్లించేసి.. పేదలు, బడుగు, బలహీన వర్గాలకే 'ఈ బిడ్డ' ఎందుకు డబ్బులు ఆపేశారు? అప్పుడెప్పుడో బటన్ నొక్కి, తన సొంత, రోత పత్రికకు అప్పుడే కోట్ల విలువైన ప్రకటనలు ఇచ్చుకుని.. అసలు లబ్ధిదారులకు మాత్రం ఇప్పుడు డబ్బులు వేస్తామనడమేమిటి? ఇదంతా... జగన్నాటకం! పోలింగ్‌కు ఒకటి, రెండు రోజుల ముందు ఖాతాల్లో డబ్బులు జమచేసి, జనం సొమ్ముతోనే జనం ఓట్లను కొనుగోలు చేయాలన్న వ్యూహం! ఈ జగన్నాటకాన్ని ఎన్నికల సంఘమే బయటపెట్టింది. ఇప్పుడో జనవరిలో నొక్కిన బటన్ సొమ్ములు ఇప్పుడు జమచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న కుయుక్తులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కడిగిపారేసింది. 'జవాబు చెప్పండి' అంటూ శుక్రవారం ఈసీ సంధించిన ప్రశ్నలతో ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఆర్థిక శాఖ అధికారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. "ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా, అదీ పోలింగ్‌కు రెండు రోజుల ముందు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులేయడమంటే అధికార బలంతో ఓటర్లను ప్రభావితం చేయడమే! ఇది కోడ్‌ను ఉల్లంఘించడమే. పోలింగ్ ముగిసిన తర్వాత (మే 13) ఎప్పుడైనా ఖాతాల్లో డబ్బులు వేసుకోవచ్చు" అని సీఎస్‌ను ఈసీ ఆదేశించింది.

అర్ధరాత్రి హంగామా...

హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుతో లభించిన వెసులుబాటుతో... అప్పటికప్పుడు డబ్బులు వేసేలా గురువారం అర్ధరాత్రి ఉరుకులు పరుగులు తీశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ... ఎన్నికల ముందు జనం ఖాతాల్లో డబ్బులు వేయాలంటే ఈసీ అనుమతి కావాల్సిందే. దీంతో... కోర్టు తీర్పును ఉటంకిస్తూ, తమకు అనుమతి ఇవ్వాలని గురువారం అర్ధరాత్రి 1 గంటకు ఈసీకి సీఎస్ లేఖ రాశారు. శుక్రవారం ఉదయం దీనిపై ఈసీ స్పందించింది. వరుస ప్రశ్నలు సంధించింది. అవి...



- జనవరి, ఫిబ్రవరి, మార్చిలోనే బటన్లు నొక్కినప్పటికీ.. డబ్బుల్లేక డీబీటీ చేయలేదని చెప్పారు కదా! అప్పుడు లేని డబ్బులు సరిగ్గా పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఎలా వచ్చాయి?
- జనవరి - మార్చి వరకు రాష్ట్ర ఆదాయం, ఖర్చుల వివరాలు పంపండి. అలాగే, 6 పథకాలకు ఒకే సారి డీబీటీ చేయడానికి ఇన్ని డబ్బులెలా వచ్చాయో చెప్పండి!
- ఐదేళ్లలో ఈ 6 పథకాలకు ఎప్పుడెప్పుడు బటన్లు నొక్కారు? ఎన్ని రోజులకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయి? ఇన్ని పథకాలకు కలిపి గంపగుత్తగా ఖాతాల్లోకి గతంలో ఎప్పుడైనా విడుదల చేశారా?
- పోలింగ్ తర్వాతే డీబీటీ చేయాలన్న ఈసీఐ ఆదేశాలకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసిన వారు ఈ పథకాల లబ్ధిదారుల జాబితాలో ఉన్నారా?
- 5 నెలల నుంచి నొక్కుతున్న బటన్ల డబ్బులను ఈ రోజే(పదో తేదీనే) ఖాతాల్లో వేయాల్సిన అత్యవసరం ఏంటి వేయకపోతే ఈ ఒక్క రోజులో ఏమైపోతుందో చెప్పండి.
- మార్చిలో కోడ్ వస్తుందని, మేలో పోలింగ్ ఉంటుందని తెలిసినా డబ్బులు ఖాతాల్లో ఎందుకు వేయలేదు?
- బటన్లు నొక్కిన పథకాలకు ఫలానా తేదీల్లో డబ్బు జమ చేయాలని ముందుగానే నిర్ణయించారా? సంబంధిత జీవోలు, ఆదేశాల కాపీలు, పత్రాలు ఉన్నాయా?

కుట్ర బట్టబయలు...

ఈసీ ప్రశ్నలకు సీఎస్ శుక్రవారం మధ్యాహ్నం సమాధానాలతో లేఖ రాశారు. దానిపై సాయంత్రానికే ఈసీ తన ఆదేశాలు వెలువరించింది. "మీరు ఇచ్చిన వివరాల ప్రకారం... జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక పరిస్థితి బాగానే ఉంది. ఇప్పుడు ఖాతాల్లో వేస్తామంటున్న డబ్బులను అప్పుడే వేసేందుకు నిధులు ఉన్నాయి. కానీ, జాప్యం జరగడానికి సీఎస్ చెప్పిన సమాధానం సంతృప్తికరంగా లేదు. పైగా... మే నెలలో ఎప్పుడూ డీబీటీ పథకాలకు నిధులు జమ చేయలేదు. ఇప్పుడు.. పోలింగ్ ముందురోజే, శుక్రవారమే వేయాల్సినంత అత్యవసరం ఏముంది? పోలింగ్ తర్వాత ఎప్పుడైనా జమ చేసుకోండి" అని ఆదేశాలిచ్చింది. ఎన్నికల్లో లబ్ధికే ఇప్పుడు డబ్బులు వేయాలనే వ్యూహం రచించినట్లు నిర్ధారణకు వచ్చింది.

అక్రమాలు చేయలేం!

తేల్చిచెప్పిన అధికారులు

జగన్ వీరవిధేయులైన సీఎస్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు డబ్బులు విడుదల చేయడానికి అన్నీ సిద్ధం చేసుకున్నప్పటికీ... కిందిస్థాయి అధికారులు గీత దాటేందుకు ససేమిరా అన్నారు. బడ్జెట్, బీఆర్వోలు లేకపోవడంతో పాటు సాంకేతికంగానూ కుదరలేదు. ఈసీ ఆదేశాలకు వ్యతిరేకంగా, కోడ్‌కు విరుద్ధంగా పనిచేయడానికి ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు ముందుకురాలేదు. గురువారం రాత్రి హైకోర్టు ఉత్తర్వులు రాగానే... తెల్లారేసరికే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయాలంటూ అన్ని శాఖలపై ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ తీవ్ర ఒత్తిడి చేశారు. నిజానికి... ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆ 6 పథకాలకు బడ్జెట్ కేటాయించలేదు. కొత్త ఆర్థిక సంవత్సరంలోబడ్జెట్ రిలీజ్ ఆర్డర్లు ఇవ్వలేదు. తమ శాఖల నుంచి నిధుల విడుదల చేయబోమని అధికారులు స్పష్టంగా చెప్పారు. అదనపు బడ్జెట్, బీఆర్వోలు కావాలంటూ కొందరు ఆర్థిక శాఖకు ఫైళ్లు పెట్టారు. మరోవైపు.. అప్పటికప్పుడు డబ్బులు పంపేలా ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కొన్ని సాఫ్ట్‌వేర్ మార్పులు చేయడానికి ప్రయత్నించారు. 6 పథకాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రాథమికంగా క్లియర్ చేసినప్పటికీ, ఆర్‌బీఐకి సంబంధించి ఈ-కుబేర్ ప్లాట్‌ఫామ్‌పై వాటిని చివరి నిమిషంలో ఆపాల్సి వచ్చింది.

ఇదీ జరిగింది..

4 నెలల కిందట నొక్కిన బటన్‌లకు ఎన్నికల ముందు డబ్బులేసి లబ్ధి పొందాలన్నది జగన్ వ్యూహం! గురువారం ఉదయం నుంచి శుక్రవారం రాత్రి దాకా ఈ హైడ్రామా సాగిందిలా...

గురువారం: ఎప్పుడో నొక్కిన బటన్‌లకు ఇప్పుడు, పోలింగ్ ముందు డబ్బులు ఇవ్వడం ప్రజాప్రాతినిధ్య చట్టం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని ఈసీ స్పష్టం చేసింది.

రాత్రి 10 గంటలు: ఈసీ ఆదేశాలను శుక్రవారం వరకు నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 11, 12, 13 తేదీల్లో మాత్రం నిధులు వేయొద్దని ఆదేశించింది.

అర్ధరాత్రి 1 గంట: హైకోర్టు ఉత్తర్వులతో వచ్చిన వెసులుబాటు నేపథ్యంలో... బటన్‌నొక్కుడు డబ్బులు వేసేందుకు అనుమతించాలని ఈసీకి సీఎస్ జవహర్ రెడ్డి లేఖ.

శుక్రవారం ఉదయం: ఇప్పుడే డబ్బులు ఎందుకు వేయాలనుకుంటున్నారు, జనవరి నుంచి మార్చి మధ్య మీ ఆర్థిక పరిస్థితి సహకరించలేదా.. వివరాలు చెప్పాలని ఈసీ ఆదేశం.

మధ్యాహ్నం 2 గంటలు: ఆర్థిక పరిస్థితి వివరిస్తూ ఈసీకి జవహర్ రెడ్డి జవాబు.

సాయంత్రం 4 గంటలు: హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీలును విచారించిన ధర్మాసనం... ఈ సమయంలో ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండదనే అభిప్రాయంతో విచారణ వాయిదా!

సాయంత్రం 7 గంటలు: సీఎస్ లేఖలో పొందుపరిచిన వివరాలను పరిశీలించిన ఈసీ. నిధుల విడుదలలో జగన్ సర్కారు కావాలనే జాప్యం చేసినట్లు నిర్ధారణ. "జనవరి నుంచి మార్చి వరకు బాగున్నా... అప్పుడు ఎందుకు ఇవ్వలేదు? గతంలో ఎప్పుడూ మే నెలలో డీబీటీ నిధులు ఇచ్చి దాఖలాలు లేవు కదా! ఇప్పుడు మాత్రం అత్యవసరం ఏముంది? పోలింగ్ ముగిశాకే డబ్బులు వేసుకోవచ్చు" అని ఈసీ స్పష్టీకరణ.

మరో 4,000 కోట్ల అప్పు

కొత్తగా మరో రూ.4,000 కోట్ల అప్పులు తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. మంగళవారం రిజర్వ్ బ్యాంకులో రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలు వేలం వేసి రూ.4,000 కోట్లు అప్పు తెస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఇప్పటి వరకు కలిపి ప్రభుత్వం రూ.17,000 కోట్ల అప్పులు తెచ్చింది.